# కిరాయి కొంప

—పి. వరాధస రావు

యాదగిరీ, సింహాచలం బి.యస్సీలో పట్టు సంపాదించుకుని, హైద్రాబాదు నగరానికి వచ్చి చేరారు. హైద్రాబాదు నగర శోభలను తిలకిస్తూ- జేబులోని డబ్బు తీరా అభిమాన తారల అందచందాలను (తెరల పైన) చూచి ఆనందిస్తూ, హోటల్ భోజనంతో పొట్ట నింపుకుంటున్నారు. (నిండకపోయినా) ఓరోజు ఆదివారం హోటల్‌లో భోజనం ముగించుకుని సినిమాలకు శలవు పెట్టి, రోడ్ల వెంబడి తిరుగుతూ నాలుగణాల పల్లీకాయలను నమలేశారు.

యాదగిరి కడుపులో తిప్పింది_ కక్కుకున్నాడు "హోటల్ భోజనం పడదురా" సెలవిచ్చాడు సింహాచలం.

"ఏం చేద్దాంరా ?" మార్కు ముఖం పెట్టాడు యాదగిరి.

"సీవాలోచించవోయ్" యాదగిరిపైన పెదవంతా వాలేశాడు చలం (యిక్కడ మనం సింహాచలాన్ని "చలం" గానూ, యాదగిరిని "గిరి"గానూ వాడుకుంటే....)

"ఇల్లద్దెకు తీసుకోవాల్రా" యికిలించాడు గిరి.

"ఈ మహానగరంలో మన కెవడిస్తాడోయ్" వకిలించాడు చలం.

"ఎందుకివ్వరూ? ఎంత మంది ఉందటంలేదూ?" గిరి భరోసా.

"ఇక నీ యిష్టం" గిరిపైనే భారం వేశాడు చలం.

"ఓరే వెతుకుదాం పద" ఉపక్రమించాడు (రు)

"ఆ కనపడే ఇల్లుంచే, దానిలో బహుశా, ఉండవచ్చు బంగళా చాలా పెద్దగా ఉంది కూడా." చలం తెలిపె.

"అడుగుదాం పదరా" అనుగేశాడు గిరి.

ఇద్దరూ ఎనాగడగాలో అని ఎవరికి వారు సతమతమౌతూ ఇంటి ముందాగి, దిక్కులు చూడసాగారు. ఎవరూ ఆ ఇంటి నుండి యివతలికి రాలేదు, తలవంచి వరి

---

లతో తూలతూగి ఎల్లెడలా సౌభాగ్యం విరాజిల్లునని చెప్పొచ్చు.

....వార్కుటమిల్లి సత్యశ్రీ

ంచాడు చలం. అది గ్రహించినవాడై "పూర్ ఫెల్లోస్ కాలింగ్ బెల్" పెట్టించుకోవవసరంలా!" పేరుకు బంగళా కట్టించారు. బంగళా"

విశ్వరూపం ప్రదర్శించబోయాడు గిరి.

"బ్రా_నా" కామన్ సెన్స్ లెస్ పెలోస్ వంతపాడి "బహుశా కిరాయికివ్వరేమో" నసిగాడు చలం.

"బ్రాన్నోయ్ లేకపోతే టులెట్ బోరు తగిలించరూ?" గిరి అనుమానం.

"అదిగైతే చూద్దాం ..." చలం ఆశ,

"వద్దురా ఖాళీ లేవేమో!" గిరి అనుమానం.

"ఆఁ.... ఆ పక్కింట్లో అడుగుదాం పదరా" చలం ఎత్తుగడ.

"జామరా "టులెట్" బోర్డు వ్రేలాడుతుంది" గిరి ఆశ

"హతవిధీ! వీనికి బోర్డుకూడా అగుపించిందీ" గతుక్కుమన్నాడు చలం.

ఎలాగయితేనేం? ఆ యింటి ముందుకు చేరారు.

"తలుపు తట్టరా...." పనికి పురమాయించాడు చలం.

"నీవే తట్టి మాట్లాడుతూ ఉండూ, నేనిప్పుడే వస్తా" అక్కడే వున్న మూత్రశాలలోకి ప్రవేశించాడు గిరి,

గిరి ననుసరించాడు చలం. పని లేకున్నా, యిద్దరూ మునిగించుకుని బయటి కొచ్చారు.

"ఇలాగైతే ఇక మనకు దొరికినట్లే" గిరి బాధ.

"ప్లీజ్ నీవు తలుపు తట్టరా నేను మాట్లాడతాను" యాచించాడు చలం.

చలం అభ్యర్థనకు గళం విప్పకుండా తలవూపి తాడించాడు గిరి. తలుపు తెరుచుకుంది. కర్టెన్ తొలగింది. "చలి పుట్టింది చలానికి" "గొంతు పెగలలేదు గిరికి."

"ఫక్కున" నవ్వింది పరదా వెనుక పందొమ్మిదేళ్ళ పడతి.

"అరూమ్సు అద్దెకు వున్నాయండీ" గిరి గొంతు గడబిడ.

"కిలకిల"మంది (కీచు) కోకిలగొంతు

"సారీ_ అద్దెకేమయినా రూమ్సు న్నాయండీ" గొంతు సవరించాడు గిరి.

ఇంతలో లోపల్నుండి ఓ మూడు కాళ్ళు, గాజు కళ్ళు బయటికొచ్చాయి.

"ధన్యవాదాలు" దేవునికి మనసులోనే చెప్పుకున్నారు గిరీ, చలం.

"ఏమయినా రూమ్సు ఖాళీ ఉన్నాయాండీ" గిరి గళానికి కొంచెం బలం వచ్చింది.

"ఎన్ని రూమ్సు కావాలి బాబూ" ముసలిగొంతు మూలిగింది.

చలం వైపు దృష్టి పారేశాడు గిరి. చలం. నేలవైపు చూపు తిప్పి, బొటన వ్రేలితో "రెండంకె" గీశాడు.

"రెండండీ...." గిరి జవాబు,

"ఎంత మందుంటారూ?"

"మేమిద్దరమే" రెండు గొంతులూ కలిశాయి.

"మీరా....!" ముడతల ముఖం యింకా ముడుచుకుని, బోసి, (బాకీ)

నోయి బారెడు తెర్చుకుంది. "లేవు వెళ్ళండి" మాటపడింది నోరు.

"నమస్తే" రెండుగొంతులూ రెట్టించి పలికాయి.

"బోర్డి లేపనే జవాబుకి, ఈ మునలాడికి యింత సేపు "యింటర్వ్యూ ఆ" రోషం రగిలింది యిద్దరిలో- "అద్దె కొంప" కొరకే ఆపన్నులయినారు గనక అవతల వేరే యింటిముందు ఆగక తప్పలేదు.

తలుపు తట్టకుండానే తరుణి ప్రత్యక్షమయ్యింది.

"రూమ్స్ ఖాళీ ఉన్నాయాండీ?" మొదటి రోషం మూలంగా గొంతులు వణకటం మర్చిపోయాయి.

"ఎవరుంటారు?" పడతి ప్రశ్న.

"మేమేనండీ.... నేనూ వీడూ, బియస్.సి చదువుతున్నాం" గిరి గొంతు పరుగుతీసింది.

"లేవు బాబూ.... చదవుకునే వారికి మేమివ్వం" తరుణి తల బిరుసుతనం.

గిరి చలాల "అరికాలి మంట"వార్నక్కున్నంది కదల్చింది.

ఈసారి తలుపు తట్టకుండానే "ఏవరండీ...." పిలిచాడు చలం.

"ఎవలూ —" ప్రశ్నించిందో చేదు గొంతు.

గుండెలు "72" సార్లకు బదులు "720" సార్లు కొట్టుకున్నాయి గిరీచలంకు.

"కిరాయి గద ఉన్నాయాండీ" పట్టుబట్టిన గొంతులు పలికాయి.

"ఆఁ వత్తాన్నా.... కిరాయికు అర్రలు గావాల్నా?"

"ఆఁ...."

"యిగో ఈడ రెండర్రలున్నాయి" "నలభయి" రూపాలియ్యండి, లెటు "గోలు"కు రూపాయె, నల్లకు మూడ్రూపాలు మొత్తం. "నలభయి ఐదు".... అఁ పదువుకుంటరా....?"

"ఆఁ.... ఔను...." పొడిగా అంది తడారినగిరిగొంతు. "మాటాడకుండా పరుగుతీద్దామన్నా పాడు సత్యత బిగరగా వాటేసుకుంది" అనుకున్నాడు గిరి.

"ఆఁ.... గట్ల జెప్పుర్రి.... గందుకనే అ మొకాలట్లగున్నయి. రెండ్రూపాల్ దక్కియిపోండ్రి...." "లేపొచ్చి బత్తి గాండ్రి."

ఆ మాటకే ఎదురు చూస్తున్న చలం "స్టార్టింగ్‌తోనే ఏక్సిలేటర్ నొక్కిన కారులా" కదిలాడు. "ధన్యుడివి దేవుడా ఇంతటితో విడిచావు" అని కనరాని దేవునికి కళ్ళు మోడ్చి, "లేపోస్తా" అని ఓ అసంపూర్ణ వాక్యాన్ని విసిరేసి. పరుగెత్తాడు ప్రాణ స్నేహితుడు పరుగిడుతూంటే, గిరికూడా "కరిగాడు" (కదిలాడు) అవతలి కొచ్చాక ఊరుకోని నోళ్ళు,

"గిరీ...."

"చెప్పు మరీ...."

"ఎక్కడ దొరకాలోయ్ అద్దెకొంప" ఏడ్పు ముఖం పెట్టాడు చలం.

"మరేం చేద్దాం" గిరి ఓదార్పు ప్రశ్న.

"ఓల్డు సిటీలో 'బాగా ఉండవచ్చు'రా (ఖాళీలు)" చలం మనసు ఓల్డు సిటీ వరకూ చలించింది. గిరి మౌనంగా కదిలాడు. అటే వస్తూన్న ఓ రిక్షా నాపారా చదువరులు.

"ఏయ్ రిక్షా వస్తావా?"

"కిదర్" (ఎక్కడ) గురుకుమంది గెడ్డం గొంతు.

గిరి కళ్ళు చలాన్ని చూశాయి చలం గళం "ఓల్డు సిటీ" అంది.

"బైఠో...." (కూర్చో) భావయుక్తంగా వచ్చింది గడ్డంలో దాక్కున్న గడుసు నోరు. ఇద్దరూ చక్ర రథమ శకటారోహణలై "కిరాయి కాంపా" దిదృక్షవ రాయణులై శ్వాస పీల్చుకున్నారు.

★ ★ ★

తనకు తెల్సిన "ఓల్డు సిటీలోని ఓ వాడలో" ముసిముసిగా నవ్వుతూ ముగించాడు ప్రయాణాన్ని రిక్షావాలా వాని "బాధ" వాడికి తెలియదు.

వాడి "ఓల్డు సిటీ" వారికి తెలియదు. ఇద్దరూ దిగి ఓ రూపాయి రిక్షా వాడి ముఖాన పడిలేపి ముందుకు నడిచారు.

"గిరీ ఇప్పుడు నీవు చేయవల్సిందేమీ లేదు. నీవు శుభమా అని మొదలెడితే అపశకునమయింది కావున కార్యక్రమారంభం మనది" చలం దీమా.

"సరే...." తేలికగా సరెండర్ చేశాడు గిరి.

ఓ యింటి గడియను చలిస్తూన్న చేతుంగతో గలగలమనిపించాడు చలం.

ఆ పక్క గడపలో కూర్చున్న ఓ పడతి "పట్టపగలు యిద్దరు మొగాళ్ళు ఒక్క యింటో తలుపు తడతారేమని" వకాల్న వచ్చేసింది. కళ్ళు తేలవేశాడు చలం. తిరిగి చూశాడు గిరి. తలుపులు తెరుచుకున్నాయి. ఓ పాతికేళ్ళ పడతి

## ఇంగ్లీషు ట్రిబ్యునల్ లో భారతీయునికి న్యాయం

లండన్ లోని ఆక్స్‌ఫర్డ్ వీధిలోని సెల్ఫ్రిడ్జిస్ దుకాణంలో సులేమాన్ సవార్ గత పదేళ్ళుగా పనిచేస్తున్నాడు. త సీనియారిటీని గుర్తించకుండా ఇతరులకు ప్రమోషన్లు ఇవ్వడాన్ని నిరసిస్తూ సంస్థ యాజమాన్యం తెల్లవారికి ప్రాముఖ్యత ఇస్తుందని ఆరోపిస్తూ పారిశ్రామిక ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేశారు, 1986లో సవార్ ను పనినుండి తొలగించారు.

ఈ కేసులో పారిశ్రామిక ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు అనుసారంగా సవార్ కు పదకొండు వేల పౌండ్లు నష్ట పరిహారంగా చెల్లించడానికి సంస్థ యాజమాన్యం అంగీకరించింది. పదకొండు వేల పౌండ్లు అంటే రెండు లక్షల 53 వేల రూపాయలను సవార్ నష్టపరిహారం పొందారు.

వళ్ళగిలించింది. "హాలోస్మి మళ్ళీ ఆడ దర్శనం?" అనుకున్నాడు చలం. ఐనా, "కిరాయికి రూమ్మున్నాయాండీ" ధైర్యం చేకూర్చుకున్నాడు.

"హి... హి... హ్హి....హ్హి" తెరుచుకున్న తలుపులు మూసుకున్నాయి.

గిరి పళ్ళు కరకర లాడాయి.

చలం పిడికిళ్ళు బిగుసుకొని చెమట పుట్టాయి.

"పోనీరా ఆ ఇంటిలో అడుగుదాం" సముదాయించాడు చలం.

ఆ ఇంటిలో, తట్టకుండానే తెరుచుకున్న తలుపుల్లోంచి. ఓ వయ్యారి(పైకి మాత్రం) చలం చేయిని,వడిసి పట్టుకుని లోపలికి లాగింది.

ఈ హటాత్పరి ణామానికి ఆశ్చర్య పడుతూనే అడుగేశాడు లోపలికి. బలం లేనివాడయిన చలం. అమాయకంగా ఆలోచిస్తూన్న గిరిని, కిల కిల నవ్వుతూ ఓ "చిలక" అటు పక్క గదవలోనికి లాగింది.

"కిరాయి కొంప" దొరకక్కన్నా "ఓ మాదిరి కిరాయి కొంపల్లోకి" చేర్చబడ్డారు, ఆవారి అవస్థకు "మురికివాడ" ముసిముసిగా నవ్వింది.

ఓ అరగంట తరువాత, "నలిగిన గుడ్డలు," "చిరిగిన జేబులు" "రేగిన జుత్తులు", "పొంగి కన్నీరాగిన కళ్ళు" యువతల కెళ్ళాయి. నలిగిన గుడ్డలు "ఖాళీ" ,జేబులవైపు చూస్తే చిరిగిన జేబులు అమాయకంగా "కిరాయి కొంప"ల వైపు చూశాయి.

ఈసారి ఆ మురికివాడ పెద్దగానే నవ్వింది.

✱

# చెలీ!

ఉన్నమాట అన్నానని
ఉలికి పడుతుదువేం చెలీ!
ఉడుకుదున్న నీ పరువము
ఒలకబోతువేల సఖీ
నీ కన్నులు కలువల పూ
రేకులయని నేనంటే
నీ వన్నెకు బంగారపు
శివియ పరిరాదంటే
ఎందుకు నీ వాల్గన్నుల
పంతజేసి వీక్షింతువు
మధురమయిన బాధరేపి
మరి మరి నను శిక్షింతువు?
రాయంచల మించు ఒయా
రంపు నడక నీదంటే
సుందరి నిను పొంద గలుగు
సుకృతంబే నాదంటే
ఎందుకు నీ పెదవులపై
చిందింతువు చిరునగవును
చేతకు చేరగరాకనె
ఛేదింతువు నా మనమును

—తిరువీధుల జగన్మోహన
రావు